# జహీరాబాద్ లో ఉచితంగా చెత్త సేకరణ చేపట్టాలి

- ప్రైవేటు వ్యక్తుల ద్వారా చెత్త సేకరణతో వాగ్వివాదాలు
- రోడ్డు పక్కన చెత్తను వేస్తున్న నివాసితులు
- మున్సిపాలిటీ ఆధ్వర్యంలోనే చెత్త సేకరించాలి
- డిమాండ్ సాధనకు పార్టీలకతీతంగా మద్ధతునివ్వాలి







సోమవారం 20 జులై 2026

పేజీలు : 8


# గ్రామ సమస్యలపై నిర్లక్ష్యం

- ఇందిరమ్మ ఇండ్ల ఫోటోలు తీయకపోవడంతో ఇబ్బందులు..
- గ్రామానికి రాని పంచాయతీ కార్యదర్శిపై గ్రామస్తుల ఆగ్రహం...

కొండాపూర్ ప్రజా జ్యోతి

కొండాపూర్ మండలానికి మారుమూల గ్రామమైన మన్సాన్పల్లి గ్రామానికి పంచాయతీ కార్యదర్శి తరచూ రాకపోవడం, సమయపాలన పాటించకపోవడం, గ్రామ సమస్యలను పట్టించుకోకపోవడంతో పంచాయతీ కార్యదర్శిపై గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధి నిర్వహణ, డ్రైనేజీ సమస్యలు, పన్నుల రికార్డులు, ధ్రువపత్రాలకు సంబంధించిన దరఖాస్తులు వంటి అనేక సమస్యలు పేరుకుపోయినా కార్యదర్శి అందుబాటులో ఉండడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కార్యాలయానికి వచ్చిన ప్రజలు గంటల తరబడి వేచి చూసినా కార్యదర్శి రాకపోవడంతో నిరాశగా వెనుదిరుగుతున్నట్లు తెలిపారు.గ్రామంలో సమస్యలు తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించకుండా, ప్రజల ఫిర్యాదులను పట్టించుకోకపోవడం వల్ల అభివృద్ధి పనులు కూడా ఆలస్యమవుతున్నాయని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పంచాయతీ కార్యదర్శి విధుల నిర్వహణపై విచారణ చేపట్టి, గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.






# అంగరంగ వైభవంగా శాలివాహన బోనాలు..

## ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, సునీత లక్ష్మారెడ్డి

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో శాలివాహన బోనాల మహోత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ వేడుకల్లో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు.

# ఎస్ఐఆర్ గడువు పొడిగింపును సద్వినియోగం చేసుకోవాలి

## - ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి





**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 19:** ఓటరు నమోదు, సవరణల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ఐఆర్ కార్యక్రమం గడువును ఆగస్టు 3 వరకు పొడిగించిన నేపథ్యంలో, ఈ అవకాశాన్ని ప్రతి ఓటర్ సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బూత్ స్థాయి ఏజెంట్లకు నిర్వహించిన ప్రత్యేక అవగాహన సదస్సు కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్, నారాయణఖేడ్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మహ్మద్ ఫహీం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి బూత్ స్థాయి ఏజెంట్ తమ పరిధిలోని గ్రామాల్లో పర్యటించి అర్హులైన ప్రతి ఓటరితో ఎస్ఐఆర్ ఫారాలను పూర్తిగా నింపించాలని సూచించారు. ఉపాధి, విద్య తదితర కారణాలతో హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లను కూడా సంప్రదించి, ఎస్ఐఆర్ ప్రాముఖ్యతను వివరించి వారి నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని కోరారు. రాబోయే పది రోజుల పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ ఏజెంట్లు పూర్తిస్థాయిలో ఎస్ఐఆర్ కార్యక్రమంపైనే దృష్టి సారించి, నియోజకవర్గంలో వంద శాతం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్ మహ్మద్ ఫహీం మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటరు నమోదు అత్యంత కీలకమైన ప్రక్రియ అని, బూత్ స్థాయి ఏజెంట్లు ప్రతి ఇంటికీ వెళ్లి ఓటరు నమోదు, సవరణలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మున్సిపల్ వైస్ ఛైర్మన్ దారం శంకర్, జహీరాబాద్ పార్లమెంట్ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్ పాటిల్, మాజీ ఎంపీటీసీ పండరీ రెడ్డి, కౌన్సిలర్లు షారుక్ ఖాన్, మహేష్ చౌహాన్, కోఆప్షన్ సభ్యులు ముంతాజ్, మొహీద్, మాజీ మండల అధ్యక్షులు తహేర్ అలీ, నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచ్‌లు, బూత్ స్థాయి ఏజెంట్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కుమ్మర్ల బోనాల పండుగలో పాల్గొన్న డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి

## అశాడ మాసం సందర్భంగా సంగారెడ్డి ఎఫ్అర్ఎస్ ఎల్లమ్మ కు తొలి బోనం సమర్పించిన కుమ్మర్లు







**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి :** అశాడ మాసం సందర్భంగా సంగారెడ్డి పట్టణం లో బోనాల ఉత్సవాలు మొదలయ్యాయి. ఆనవాయితీగా ఎఫ్అర్ఎస్ ఎల్లమ్మ తల్లి కి కుమ్మర్లు తొలి బోనం సమర్పించారు. ఐబి నుండి మొదలుకుని ఎల్లమ్మ గుడి వరకు బోనాలను ఊరేగించారు. డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి ఈ బోనాల ఉత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఆశాడమాసం అత్యంత పవిత్రమైన మాసం అన్నారు. ఆశాడ మాసం సందర్భంగా అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించడం తరతరాలుగా వస్తున్న ఆచారం అన్నారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, కౌన్సిలర్ లు శైలేష్ రెడ్డి, కృష్ణ, అశ్విన్, కాంగ్రెస్ నాయకుడు శ్రీశైలం, కుమ్మరి సంఘం పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించాలి

### ఎమ్మెల్యే కొనింటి తో మాణిక్ రావు



**జహీరాబాద్, జూలై 19 (ప్రజా జ్యోతి న్యూస్)** మొగుడంపల్లి మండలం మన్నాపూర్ , జాంబౌర్ బౌడి తండా, మిర్జంపల్లి తండా , మొగుడంపల్లి మండల కేంద్రంలో మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, గార్లతో మండలం లో పర్యటించి ౡ×= ప్రక్రియను శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు సమీక్షించారు. ప్రతి ఓటు అత్యంత కీలకం మీ వార్డు/గ్రామ బూత్ ల పరిధిలో జరుగుతున్న ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొనండి. బూత్ లెవల్ ఆఫీసర్ (దీూూ)తో సమన్వయం చేసుకొని ప్రతి అర్హత ఓటు ఆన్‌లైన్ నమోదు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి. అలాగే మన బూత్ లెవల్ ఏజెంట్ (దీూూ)తో కలిసి ప్రతి ఓటరికి అవసరమైన సహకారం అందించి,ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేయించాలి అని అన్నారు .ఈ కార్యక్రమంలో గోపాల్, సురేష్, ఈశ్వర్ రెడ్డి, సంజీవ్ పవార్ ,తిమోతి, దేవిదాస్ జాదవ్, నాగిశెట్టి , ఈశ్వర్, అంజన్న, సంజు రాథోడ్ రాంశెట్టి, లింబాజీ, చందర్, అర్జున్నృపాకర్, రాములు, షికారి గోపాల్ , జెట్యప్పా , బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## మహాధర్నాను విజయవంతం చేయాలి

### నారాయణఖేడ్‌లో విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల జేఏసీ సమావేశం



**నారాయణఖేడ్, జూల్19, (ప్రజాజ్యోతి):** విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 22న టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం నారాయణఖేడ్‌లో జోగిపేట డివిజన్ స్థాయి విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల జేఏసీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో మహాధర్నా నిర్వహణకు సంబంధించిన కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ప్రతి ఆర్టిజన్ కార్మికుడు మహాధర్నాలో తప్పనిసరిగా పాల్గొని కార్మికుల ఐక్యతను చాటాలని, న్యాయమైన డిమాండ్ల సాధనకు అందరూ కలిసికట్టుగా ఉద్యమించాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఈ మహాధర్నా కీలకమని పేర్కొన్నారు.

**పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపు**

జోగిపేట డివిజన్ పరిధిలోని అన్ని సెక్షన్ల ఆర్టిజన్ కార్మికులు భారీ సంఖ్యలో హాజరై మహాధర్నాను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఉమ్మడి మెదక్ జిల్లా, జోగిపేట డివిజన్ జేఏసీ నాయకులు ఉద్యమ కార్యాచరణపై తమ అభిప్రాయాలు వెల్లడించారు. ఈ సమావేశంలో జేఏసీ చైర్మన్ రంజిత్, కన్వీనర్ రాజేందర్, వైస్ చైర్మన్ జోగినాథ్, కో-కన్వీనర్ నారాయణ గౌడ్, అలాగే ప్రవీణ్ కుమార్, మహిపాల్ రెడ్డి, సాయిలు, ప్రవీణ్, రమేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు







**జహీరాబాద్, జూలై 19 (ప్రజా జ్యోతి న్యూస్)** మొగుడంపల్లి మండలం ఔరంగ్ నగర్ గ్రామ సర్పంచ్ జవీద్ పటేల్, ఉప సర్పంచ్ శేఖర్, వార్డ్ మెంబర్ లు అల్తాఫ్ ,దేవప్ప, విఠల్ , మల్లప్ప ఓ నాయకులు ఎండి.హుస్సేన్ ఖాన్ ఎండి.ముల్తాన్, ఎండి. హనీఫ్షముద్దీన్ ,ఒగ్గు అంజయ్య ఎ.బక్కా రెడ్డి ఎండి.అజీజ్, ఎండి. జాకీర్ పటేల్, ఎండి.మియా పటేల్, ఎండి. జావేద్ పటేల్, జి. నహీమ్ రెడ్డి, ఎండి. మొహసీన్, ఎండి. రఫీయుద్దీన్, ఎండి. మహబూబ్ ఖాన్, ఎండి. సత్తార్ కాంట్జీ, ఎండి. మల్లప్ప, ఎండి. మస్తాన్ తిలోర్ సుమారుగా 150 మంది గ్రామస్థులు బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. వారికి గులాబీ కండువలతో స్వాగతం పలికిన శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. హామీల అమలులో వైఫల్యం:లిలి ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, మాయమాట లను నమ్మి ప్రజలు ఓటేశారని, కానీ అధికారం లోకి వచ్చాక ఆ హామీలను గాలికొదిలేసి ప్రజలను పూర్తిగా వంచించారని ఎమ్మెల్యే మండిపడ్డారు. సంక్షేమ పథకాలకు మంగళం గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు అండగా నిలిచిన రైతుబంధు, దళితబంధు, కేసీఆర్ కిట్ వంటి అనేక అద్భుతమైన సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసి, పేద ప్రజల పొట్ట కొడుతోందని ఆరోపించారు. రైతాంగానికి తీవ్ర అన్యాయం రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి కాలయాపన చేస్తూ, సాగు నీరు, ఉచిత విద్యుత్ సరఫరాలో కోతలు విధిస్తూ రైతాంగాన్ని కాంగ్రెస్ సర్కార్ రోడ్డున పడేసిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి కుంటుపడింది. గ్రామాల్లో ప్రగతి చక్రాలు పూర్తిగా నిలిచిపోయాయని, స్థానిక సంస్థలకు నిధులు విడుదల చేయకుండా సర్పంచులను, స్థానిక నాయకులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతి రేక విధానాలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని, రాబోయే రోజుల్లో ప్రజలే ఈ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే మాణిక్ రావు హెచ్చరించారు. ఈ అన్యాయాలపై పోరాడేందుకే నాయకులు బిఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్, సురేష్, ఈశ్వర్ రెడ్డి, సంజీవ్ పవార్, తిమోతి, సిద్ధప్ప, దేవిదాస్ జాదవ్, నాగిశెట్టి, ఈశ్వర్, అంజన్న, సంజు రాథోడ్ రాంశెట్టి, లింబాజీ, పండు రంగ రెడ్డి, చందర్, అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి బిడ్డల పెద్ద దిక్కు శాంతి ఫౌండేషన్

## చైర్మన్ తెలంగాణ రాష్ట్ర భీమ్ ఆర్మీ చీఫ్ సిద్దు రావన్



**జహీరాబాద్ జూలై 19(ప్రజా జ్యోతి న్యూస్)** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజక వర్గం కోహిర్ మండలం చింతల గట్టు గ్రామ పంచాయతీ పరిధిలో బహుజనుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మొదటగా పూలమాల వేసి అంబేద్కర్ ఆశీస్సులతో దర్గాను సందర్శించి చర్చికి వెళ్లి దైవానుగ్రహం పొంది పోచమ్మ తల్లిఅనుగ్రహం పొందడం జరిగింది మన ఊరు మన బిడ్డ మన స్థానికుడు మన అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా తల్లి పేరున కొడుకు నిర్మించిన ఓ అద్భుతమైన రూపకల్పననే ఈ శాంతి ఫౌండేషన్. కోల్పోయిన దాని విలువ ఎంత అనేది పోగొట్టుకున్న వాళ్లకే తెలుస్తుందని ఈ సందర్భంగా తన తల్లి శాంతమ్మ జ్ఞాపకం చేసుకున్నారు. మనం ఎవరికీ ఏది ఇస్తామో తిరిగి అదే మనకు వస్తుందని కన్నతల్లి ఆశయం నెరవేర్చడంలో నిజమైన విజయం ఉందని చింతల గట్టు గ్రామపంచాయతీ దగ్గర జరిగిన సమావేశంలో శాంతి ఫౌండేషన్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర భీమ్ ఆర్మీ చీఫ్ సిద్దు రావణ్ అన్నారు. దానం చేసే చేతులే సమాజానికి నిజమైన సంపదని పేదింటి బిడ్డలకు పెద్దదిక్కుగా నిస్వార్థమైన సేవ ప్రేమికుడి గా మీ ముందుకు ఈ చిరుకానుకలు తీసుకు రావడం జరిగిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా శాంతి ఫౌండేషన్ ఆధ్వర్యం లో గ్రామంలో కడు పేద కుటుంబాలకు నిత్యవసర వస్తువులు బియ్యం పంపిణీ రోజువారి అవసరాల నిమిత్తం ఆర్థిక సహాయం కూడా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు కళాకారులు డప్పుల దరువులతో ఆటపాటలతో గ్రామంలో ఉన్న అన్ని కులాలను ఏకం చేస్తూ ఆహ్లాద కరమైన వాతావరణంలో ఈ కార్యక్రమం విజయవంతం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విద్యాసాగర్ ఉప సర్పంచ్ ఖలీల్ భాషా, వార్డు సభ్యులు యువకులు గ్రామస్తులు, భీమ్ ఆర్మీ టీం పాల్గొన్నారు.ఈ సందర్భంగా శాంతి ఫౌండేషన్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర భీమ్ ఆర్మీ చీఫ్ సిద్దు రావణ్ ని సర్పంచ్ వార్డు సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది.

## వోక్సెన్ యూనివర్సిటీలో మెరిసిన ఆణిముత్యం :




**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన గడీల అనిత బాలరాజ్ గౌడ్ కుమార్తె శ్రవీణ్య ప్రముఖ వోక్సెన్ యూనివర్సిటీ నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి విశిష్ట ప్రతిభ కనబరిచి గ్రామానికి ఆదర్శంగా నిలిచింది.యూనివర్సిటీ నిర్వహించిన గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి టాప్–10 విద్యార్థుల జాబితాలో స్థానం సంపాదించింది.అంతేకాకుండా విద్యార్థుల విద్యా ప్రతిభ క్రమశిక్షణ, అత్యుత్తమ అకాడమిక్ ఫలితాలను గుర్తిస్తూ అందించే ప్రతిష్టాత్మక 'డీన్స్ లిస్ట్ లో కూడా ఆమెకు చోటు దక్కడం విశేషం. కొండాపూర్ మండలానికి చెందిన విద్యార్థిని ఈ స్థాయిలో గుర్తింపు పొందడం ఇదే తొలిసారి కావడంతో గ్రామస్తులు, బంధువులు, స్నేహితులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.శ్రవీణ్య సాధించిన ఈ విజయం యువతకు ఆదర్శంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అవరోధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శ్రావీణ్యను ఆమె తల్లిదండ్రులు అనిత, బాలరాజ్ గౌడ్ అభినందిస్తూ చిన్ననాటి నుంచే చదువుపై చూపిన ఆసక్తి,కృషి,పట్టుదల ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. ఈ సందర్భంగా శ్రావీణ్య మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ప్రతి అడుగులోనూ అండగా నిలిచిన నా తల్లిదండ్రుల ప్రోత్సాహమే నా విజయానికి కారణం. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకొని వారి ఆశయాలను నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపింది.

## ఎల్ నినో ఎఫెక్ట్... పెరిగిన కరెంట్ బిల్లు....

## గృహజ్యోతినుంచి 4 లక్షల మంది ఔట్

**హైదరాబాద్ :** తెలంగాణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పేద కుటుంబాలకు గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తోంది. దీంతో చాలా మంది జీరో కరెంటు బిల్లు వస్తోంది. అయితే వేసవిలో కొందరు కూలర్లు, ఏసీలు వాడడంతో 200 యూనిట్లు దాటి బిల్లు చెల్లిస్తున్నారు. వర్షాకాలం రాగానే మళ్లీ జీరో బిల్లుతో లబ్ది పొందుతున్నారు. అయితే ఈ సారి ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు కురవడం లేదు. దీంతో రైతులు ఇప్పటికే ఇబ్బంది పడుతున్నారు. తాజాగా దీని ప్రభావం గృహజ్యోతి లబ్ధిదారులపైనా పడింది. వాతావరణ వ్యత్యాసాలతో గృహజ్యోతి లబ్ధిదారులు సవాళ్లను ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో కూడా అసాధారణ ఎండలు, ఉక్కపోత కారణంగా గృహ విద్యుత్ వినియోగం పెరగడంతో అనేక మంది లబ్ధిదారులు అర్హత కోల్పోతున్నారు.ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎన్‌పీడీసీఎల్)పరిధిలోనే సుమారు నాలుగు లక్షల మంది లబ్ధిదారులు పథకంతో లబ్ది పొందలేకపోయారు. మొత్తం 26.54 లక్షల మంది నమోదైన వారిలో కేవలం 22.59 లక్షల మందికి మాత్రమే జీరో బిల్లు వచ్చింది.

# రహదారి నిధులపై వట్‌పల్లిలో కాంగ్రెస్ సంబరాలు

మంత్రి దామోదర్ రాజనర్సింహకు పాలాభిషేకంతో కృతజ్ఞతలు

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని నాయకుల విజ్ఞప్తి

**అందోల్ జూలై19, (ప్రజాజ్యోతి):** ఆందోల్ నియోజకవర్గంలో కీలక రహదారుల అభివృద్ధికి భారీగా నిధులు మంజూరు కావడంపై వట్‌పల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆదివారం సంబరాలు నిర్వహించారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అల్లాదుర్గ్--మెటల్‌కుంట, జోగిపేట--వట్‌పల్లి, భూత్కూర్--వట్‌పల్లి రహదారుల అభివృద్ధికి భారీ నిధులు మంజూరు కావడం మండల అభివృద్ధిలో కీలక ఘట్టమని పేర్కొన్నారు. ఈ రహదారులు పూర్తయితే గ్రామీణ ప్రాంతాల ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు వ్యవసాయం, వ్యాపారం, విద్య, వైద్య రంగాలకు కూడా ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ నాయకత్వంలో ఆందోల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని, భవిష్యత్తులో కూడా మరిన్ని మౌలిక వసతుల ప్రాజెక్టులు, సంక్షేమ కార్యక్రమాలు



చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విశ్వాస్, మాజీ మండల అధ్యక్షుడు రమేష్ జోషి, ఆత్మ కమిటీ చైర్మన్ కాసూర్ రావు, మాజీ ఎంపీపీ విఠల్, సర్పంచ్ రవీందర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్‌రావు, ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు ఖాజా, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు దిగంబర్‌రావు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, సోషల్ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రూ.7 లక్షల పంచాయతీ నిధుల దుర్వినియోగం..

## బాధ్యులపై చర్యలేవీ?

జిల్లా పంచాయతీ అధికారుల మౌనంపై విమర్శలు..




**కొండాపూర్ ప్రజా జ్యోతి** మునిదేవునిపల్లి గ్రామ పంచాయతీ ఖాతాల నుంచి సుమారు రూ.7 లక్షల ప్రజాధనం దుర్వినియో గం జరిగినట్లు ఆరోపణలు వెలువడినప్పటికీ, సంబంధిత సర్పంచ్, పంచాయతీ కార్యదర్శిపై ఇప్పటి వరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడంపై జిల్లా పంచాయతీ అధికారుల వైఖరి తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. పంచాయతీ నిధుల దుర్వినియో గంపై గ్రామస్థులు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, విచారణను వేగవంతం చేయకుండా అధికారులు కాలయాపన చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజాధనం దుర్విని యోగం వంటి తీవ్రమైన ఆరోపణల్లో బాధ్యులను వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ప్రజాధనాన్ని కాపాడాల్సిన వ్యవస్థే ప్రశ్నార్థకంగా మారిందని స్థానికులు అంటున్నారు. విచారణ నివేదికను బహిర్గతం చేసి, దుర్వినియోగానికి పాల్పడిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఆలస్యం కొనసాగితే ప్రజలు ఆందోళన కార్యక్రమాలకు దిగే అవకాశముందని హెచ్చరిస్తున్నారు.

"అధికారుల స్పందన కోసం ఎదురుచూపులు"

# జహీరాబాద్ లో ఉచితంగా చెత్త సేకరణ చేపట్టాలి

ప్రైవేటు వ్యక్తుల ద్వారా చెత్త సేకరణతో వాగ్వివాదాలు

రోడ్డు పక్కన చెత్తను వేస్తున్న నివాసితులు

మున్సిపాలిటీ ఆధ్వర్యంలోనే చెత్త సేకరించాలి

డిమాండ్ సాధనకు పార్టీలకతీతంగా మద్దతునివ్వాలి

36 వార్డు కౌన్సిలర్ అప్పం శ్రావణ్ కుమార్

**జహీరాబాద్, జూలై 19 (ప్రజా జ్యోతి న్యూస్)** మున్సిపాలిటీ పరిధిలోని నివాస గృహాల నుంచి ఉచితంగా చెత్తను సేకరించాలని 36 వార్డు కౌన్సిలర్ అప్పం శ్రావణ్ కుమార్ అధికారులను డిమాండ్ చేశారు. ఈ విషయమై ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రైవేటు వ్యక్తుల చేతిలో చెత్త సేకరణ వ్యవస్థ ఉందన్నారు. ఇది అనేక వివాదాలకు దారి తీస్తోందన్నారు. చెత్త సేకరణ వాహన నిర్వాహకులు ప్రజల నుంచి ఇష్టారీతిన డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. డబ్బులు ఇవ్వని ప్రజలకు కనీస మర్యాద ఇవ్వడం లేదన్నారు. దాని వల్ల తరచూ వాగ్వివాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆరోపించారు. డబ్బులు ఇవ్వని వారి నుంచి చెత్త సేకరించకపోవడంతో సదరు నివాసి తులు రోడ్డుపైన, మురుగునీటి కాలువల్లో చెత్తను పడేస్తున్నారని పేర్కొన్నారు. దాని వల్ల పారిశుద్ధ్య సమస్య ఏర్పడుతోందని వివరించారు. పరిసరాల్లో అపరిశుభ్ర వాతా వరణం కారణంగా దోమలు బెడద పెరుగు తోందన్నారు. దుర్వాసన వ్యాప్తి చెందే దుస్థితి ఏర్పడుతోందన్నారు. తద్వారా ప్రజలు అనారోగ్యా నికి గురవుతున్నారని చెప్పారు. ప్రజలు



సకాలంలో పన్నులు చెల్లిస్తున్నప్పటికీ వారికి ఆరోగ్యకరమైన వాతావరణం అందించడం లో మున్సిపల్ అధికారులు విఫలమవ్వడం బాధాకర మన్నారు. వివిధ మార్గాల్లో మున్సిపాలిటీకి ఆదాయం సమకూరుతున్నా కూడా చెత్తపై పైసలు వసూలు చేయడం సరికాదని అభిప్రాయ పడ్డారు. వెంటనే ప్రైవేటు వ్యక్తులను చెత్త సేకరణ విభాగం నుంచి తొలగించి.. మున్సిపాలిటీ ఆధ్వర్యంలోనే ఉచితంగా చెత్తసేకరణ చేయాలని స్పష్టం చేశారు. తద్వారా స్వచ్ఛ భారత్, స్వచ్ఛ తెలంగాణ స్ఫూర్తిని కాపాడాలన్నారు. డిమాండ్ సాధనకు పార్టీలకు అతీతంగా నాయకులంతా సహకరించాలని ప్రజారోగ్య బాధ్యతకు, స్వచ్ఛ జహీరాబాద్ స్ఫూర్తికి బలాన్ని చేకూర్చాలని అప్పం శ్రావణ్ కుమార్ విన్నవించారు.

## ఆషాఢ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**పద్మశాలి సంఘం ఆషాఢ విందు.. ఎల్లమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు**

**సంగారెడ్డి (ప్రజా జ్యోతి)** సంగారెడ్డి పట్టణంలో ఆషాఢ మాసం సందర్భంగా నిర్వహించిన పలు ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాల్లో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు పాల్గొన్నారు. మొదటగా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆషాఢ విందు భోజన కార్యక్రమంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం పెద్దలను, సభ్యులను ఆప్యాయంగా పలకరించి ఆషాఢ మాస శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో ఐక్యత, సాంప్రదాయాల పరిరక్షణకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం ఆషాఢం సందర్భంగా మల్కాపూర్ ఎల్లమ్మ దేవాలయం వద్ద మల్కాపూర్ గౌడ్ సంఘం మాజీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎల్లమ్మ బోనాల వేడుకల్లో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, చింత సాయినాథ్, శ్రీధర్ రెడ్డి, రామప్ప, జలేందర్, అంజద్, వాజిద్‌తో పాటు పద్మశాలి సంఘం, గౌడ్ సంఘం నాయకులు, భక్తులు, స్థానిక



ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా శాలివాహన బోనాలు..

## ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, సునీత లక్ష్మారెడ్డి





**సంగారెడ్డి (ప్రజా జ్యోతి )** సంగారెడ్డి జిల్లా కేంద్రంలో శాలివాహన బోనాల మహోత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ వేడుకల్లో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. అనంతరం బోనాల ఊరేగింపులో పాల్గొని భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ, తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే బోనాల పండుగను ప్రతి ఒక్కరూ భక్తి, శ్రద్ధలతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. సంగారెడ్డి ఐబీ నుంచి కొనసాగిన బోనాల ఊరేగింపు అస్తబల్‌లోని అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా శాలివాహన బోనాల ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, సునీత లక్ష్మారెడ్డిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, చింత సాయినాథ్, శ్రీధర్ రెడ్డి, రామప్ప, జలేందర్, అంజద్, వాజిద్‌తో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫ్యాన్స్ పేరుతో హీరోల ఇమేజ్‌తో ఆట

**హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాల్లో సినిమా, రాజకీయాల మధ్య బంధం ఇప్పటిది కాదు. కానీ ఇటీవల కాలంలో ఈ బంధం సరికొత్తగా, అత్యంత ప్రమాదకరమైన మలుపు తిరిగింది. జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్ వంటి నటులు తమ అసాధారణ ప్రతిభతో పాన్ ఇండియా స్టార్లుగా ఎదిగి, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకునేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారు. సినీ కెరీర్ పరంగా క్షణం తీరిక లేకుండా వారు తమ మార్కెట్‌ను విస్తరిస్తుంటే.. కొందరు మాత్రం వారిని ప్రాంతీయ రాజకీయ చట్రంలో ఇరికించేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. వారిని పూర్తిగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాజకీయాలకే పరిమితం చేయాలనే ఒక నిగూఢ రాజకీయ కుట్ర క్షేత్రస్థాయిలో జోరుగా సాగుతోందని ఇటీవల పరిణామాలు నిరూపిస్తున్నాయి. ఈ కుట్రలో అత్యంత విస్మయపరిచే అంశం ఏమిటంటే.. సమాజంలో కొందరు వ్యక్తులు తమను తాము సదరు హీరోలకు వీరాభిమానులు గా ప్రొజెక్ట్ చేసుకుంటున్నారు. ఈ నిష్కల్మషమైన అభిమానం ముసుగులో వారు తమ సొంత రాజకీయ ఎజెండాలను అత్యంత చాకచక్యంగా అమలు చేస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా హీరోల పేర్లతో అనధికారిక అసోసియేషన్లు, డిజిటల్ గ్రూపులు సృష్టించి.. తామే ఆ హీరోల తాలూకు ఏకైక , అధికారిక ప్రతినిధులమనే ఒక కృత్రిమ భ్రమను సామాన్య ఫ్యాన్స్‌లో కల్పిస్తున్నారు.పైకి చూసేందుకు ఈ గ్రూపులు సామాజిక సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు రంగులు అద్దుతాయి. కానీ తెరవెనుక అసలు కథ వేరే ఉంటుంది. సదరు హీరోకి ప్రత్యర్థులుగా భావించే రాజకీయ నేతలపై బురదజల్లడం, ఒక రాజకీయ పార్టీకి అనుకూలంగానూ, మరో పార్టీకి వ్యతిరేకంగానూ నర్మగర్భంగా పోస్టులు పెట్టడం వీరి అసలు వ్యాపకం. చివరికి ఈ అనధికార గ్రూపులే మీడియాలోనూ, సోషల్ మీడియాలోనూ సదరు హీరోల పొలిటికల్ ఎంట్రీపై తప్పుడు వార్తలను , పుకార్లను లేవనెత్తుతూ ప్రజల్లో గందరగోళాన్ని సృష్టిస్తున్నాయి.ఇలాంటి ప్రచారాల వెనుక రాజకీయ శక్తుల పరోక్ష హస్తం, వారి ఐటీ విభాగాల ఆర్థిక అండదండలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఒక స్టార్ హీరో ఇమేజ్, ఆయనకున్న లక్షలాది మంది ఫ్యాన్స్ ఓట్ బ్యాంక్‌ను తమ వైపు తిప్పుకోవడానికి లేదా వారిని చీల్చడానికి పొలిటికల్ పార్టీలు ఈ అనధికార అసోసియేషన్లను ఒక సాధనంగా వాడుకుంటున్నాయి. తాము ఏ రాజకీయ పక్షానికి చెందినవారము కాదని, పూర్తి స్థాయిలో సినిమాలకే పరిమితమని ఆయా హీరోల పీఆర్ టీమ్స్ ఎన్నిసార్లు అధికారిక ప్రకటనలతో


## సేనలో చేరికలు ఎప్పుడు

**హైదరాబాద్ :** తెలంగాణ రక్షణ సేన కవిత పార్టీ పెట్టి నాలుగు నెలలు కావస్తుంది. అయితే ఇప్పటి వరకూ ఎవరూ ఆ పార్టీలో చేరలేదు. ఒకరు ఇద్దరు మినహా కవిత పార్టీలోకి వచ్చేందుకు పెద్దగా ఉత్సాహం చూపడం లేదు. కేసీఆర్ తనయగా కవిత కొత్త పార్టీలో బీఆర్ఎస్ నుంచి పెద్దయెత్తున వలసలు ఉంటాయని భావించారు. కవిత కూడా ఇదే అంచనా వేశారు. కవిత కూడా ఇదే విషయాన్ని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు అనేక మంది తనతో టచ్ లో ఉన్నారని చెప్పడంతో ఎవరెవరు చేరతారన్న ఉత్కంఠ అందరిలోనూ నెలకొంది. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో కవిత తెలంగాణ రక్షణ సేన పార్టీ ప్రకటించారు. ఈ సభలోనే తన అజెండాను ప్రకటించారు. అయితే నాలుగు నెలలవుతున్నప్పటికీ బీఆర్ఎస్ నేతలు ఎవరూ చేరకపోవడంతో ఒకింత ఆమె సమాధానం చెప్పుకోలేని పరిస్థితి ఏర్పడింది. గతంలో ఉన్న వారే ఎక్కువ మంది కవిత పార్టీలో ఉన్నారు. గతంలో తెలంగాణ జాగృతి సంస్థలో కీలకంగా ఉన్న వారు మాత్రమే తెలంగాణ రక్షణ సేనలోనూ కీలక భూమిక పోషిస్తున్నారు. చెప్పుకోదగ్గ నేతలు ఎవరూ పార్టీలో చేరలేదు. అయితే కవిత అనుచరులు మాత్రం ఎన్నికలకు ఇంకా సమయం ఉంది కాబట్టి వేచి చూసి వస్తారని చెబుతున్నారు. మొన్నటి వరకూ కవిత పార్టీలో చేరడానికి కొందరు ఉత్సాహం చూపారు. అందుకు సిద్ధమయ్యారని కూడా తెలిసింది. తమ అనుచరులతో సమావేశం ఏర్పాటు చేసుకుని కవిత పార్టీలోకి వెళ్లాలని నిర్ణయించుకున్నారు.. కానీ కవిత ఎప్పుడైతే ఇక తాను బీఆర్ఎస్ లోకి వెళ్లేది లేదని తెగేసి చెప్పారో.. అప్పుడు వెనక్కు తగ్గినట్లు సోషల్ మీడియాలో ఎక్కువ కామెంట్స్ వినిపిస్తున్నాయి. కవిత బీఆర్ఎస్ లో చేరితే ఆమె పార్టీ కూడా అందులో విలీనమయితే తమకు ఉపయోగముంటుందని కొందరు అంచనా వేసి వెళదామనుకున్నారు. తాను వెళ్లనని చెప్పడంతో ఇక అక్కడకు వెళ్లి రాజకీయంగా నష్టపోతామేమోనన్న ఆందోళనతో వెనక్కు తగ్గుతున్నారు. మరొకవైపు కవిత త్వరలోనే పాదయాత్ర చేయడానికి సిద్ధమవుతున్నారు. కవిత పార్టీకి కొంత హైప్ వస్తే అప్పుడు చేరికలు వస్తాయని, ఇక ఎన్నికల సమయంలో టిక్కెట్లు రాని వారు బీఫారాలు తీసుకోవడానికి తెలంగాణ రక్షణ సేన వద్దకు వస్తారన్న అంచనాలు కూడా ఉన్నాయి. మొత్తం మీద నాలుగు నెలల నుంచి కవిత పార్టీలో చేరికలు లేకపోవడం రాజకీయంగా హాట్ టాపిక్ గా మారింది.

## కొండాపూర్ మండలంలో నాణ్యతలేని సీసీ రోడ్లు..

ద్వాక్రా మహిళా సంఘ భవనాల నిర్మాణాల్లో నాణ్యత నిర్లక్ష్యం?

పంచాయతీ ఏఈపై గ్రామస్థుల ఆగ్రహం..




**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండలంలోని పలు గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ ,ప్రభుత్వ నిధులతో చేపట్టిన సీసీ రోడ్లు, ద్వాక్రా మహిళా సంఘ భవనాల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. నిర్మాణ పనులను పర్యవేక్షించాల్సిన పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు విమర్శిస్తున్నారు. గ్రామస్థుల కథనం ప్రకారం, ఇటీవల నిర్మించిన కొన్ని సీసీ రోడ్లు తక్కువ కాలంలోనే పగుళ్లు ఏర్పడి దెబ్బతింటున్నాయి. అలాగే ద్వాక్రా మహిళా సంఘాల భవనాల నిర్మాణాల్లో కూడా నాసిరకం సామగ్రిని ఉపయోగిస్తున్నారని ఆరోపిస్తున్నారు. పనుల సమయంలో అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించకపోవడం వల్లే ఇటువంటి పరిస్థితి ఏర్పడిందని స్థానికులు అంటున్నారు. నిర్మాణాల నాణ్యతపై స్వతంత్ర సాంకేతిక తనిఖీలు నిర్వహించి, లోపాలు తేలితే సంబంధిత కాంట్రాక్టర్లు, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ నిధులతో చేపట్టే అభివృద్ధి పనుల్లో పారదర్శకత, నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు.

## జూన్‌లో 10.27 మీటర్ల లోతులో నీరు

**వర్షాలు కురువక పెరగని భూగర్భ జలమట్టం**

**సాగు, తాగునీటికి ఇబ్బందులు ఏర్పడే ప్రమాదం**

**ఆదిలాబాద్ :** ఆదిలాబాద్ జిల్లాల్లో వానలు లేక రైతులు ఇబ్బందులు పడుతుండగా, భూగర్భజలాలు పెరగడం లేదు. వర్షాకాలం ప్రారంభమై 40 రోజులు గడుస్తున్నా వాన జాడలేకపోవడంతో ఎండకాలం మేలో భూగర్భ జలమట్టం 9.78 మీటర్లు ఉండగా జూన్‌లో మరింత పడిపోయి 10.27 మీటర్లకు చేరాయి. గతేడాది జూన్‌లో 9.07 మీటర్లుగా ఉన్న నీటిమట్టం వర్షాలు పడకపోవడంతో 1.20 మీటర్ల లోతుకు పడిపోయింది. అంతే లోతులో ఉన్నాయి.మిుజాం ఆదిలాబాద్ జిల్లాలోని ఐదు మండలాలు ఆదిలాబాద్ అర్బన్, బోథ్, భోరజ్, ఇంద్రవెల్లి, గాదిగూడ మండలాల్లో భూగర్భజలం 10 నుంచి 15 మీటర్ల లోతుకు చేరింది. బజార్‌హత్నూర్, జైనథ్, తలమడుగు, భీంపూర్, తాంసి, నార్నూర్, ఉట్నూర్, బేల, ఆదిలాబాద్ రూరల్ మండలాల్లో 10 మీటర్లు అంతకంటే తక్కువ లోతులోకి నీరు చేరింది. జూన్‌లో వర్షాలు పడకపోగా జూలై నెల 20 రోజులు గడుస్తున్నా.. పరిస్థితి మెరుగు పడలేదు. జిల్లాలో శనివారం వరకు 388 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 220.3 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది.

### సాగు, తాగునీటికి ఇబ్బందులు

ఆదిలాబాద్ జిల్లాలో జూన్ రెండో వారంలో వర్షాలు పడడంతో రైతులు పత్తి, సోయా పంటలు వేశారు. వానలు లేకపోవడంతో పంటల ఎదుగుదల సరిగా లేదు. దీంతో రైతులు పంటలను కాపాడుకొనేందుకు ఇబ్బందులు పడుతున్నారు. బోరుబావుల నుంచి స్ప్రింక్లర్లతో పంటలకు నీటిని అందిస్తున్నారు. సాగునీటి సౌకర్యం లేని రైతులు వానల కోసం ఎదురు చూస్తున్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాలు సరిగా పడవని వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో